# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.23.08.2025.**

**ఆంధ్రకేసరి కీ॥శే॥లు టంగుటూరి ప్రకాశంపంతులు గారి జయంతి సందర్భంగా ఘన నివాళి ఆర్పించిన అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ గారు**

ఆంధ్ర రాష్ట్ర ప్రధమ ముఖ్యమంత్రి, ఆంధ్ర కేశరి కీ॥శే॥లు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ది.**23.08.2025**వ తేదీన నగర పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు కీ॥శే॥లు టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమర యోధునిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా రాణించిన విశేష ప్రతిభాశాలి, స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమీషను భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురు నిలిచి తన గుండెలు చూపిన ధీరుడు, ధైర్యశాలి కీ.శే.లు టంగుటూరి ప్రకాశం పంతులు గారని, అప్పటి నుండి ప్రజలంతా ఆయన్ని 'ఆంధ్ర కేశరి'గా కీర్తించారన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ప్రకాశం పంతులు గారు, ఎంతో కష్టపడి, వారాల అబ్బాయిగా ఉన్నత చదువులు చదివి, స్వశక్తితో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగారని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారితో పాటు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

* * *